నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 6 నవంబర్ 2023 | MONDAY, NOVEMBER 6, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు PAGES : 12

## మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి వనమా..

మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి వనమా. 'ఏనాడూ ఆయన సొంత పనుల గురించి అడగలేదు. కేవలం కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి గురించి అడిగేవారు. అందుకే ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలి. ఏటా వరదలు వచ్చినప్పుడల్లా ముర్రేడు వాగు వల్ల లోతట్టు ప్రాంత ప్రజలు పడుతున్న ఇబ్బందులను నా దృష్టికి తెచ్చేవారు. దీంతో వెంటనే రూ.36 కోట్ల నిధులు మంజూరు చేశాను. కొత్తగూడెం, పాల్వంచ పట్టణాల అభివృద్ధికి ఎక్కువ నిధులు మంజూరు చేశాను. ఇక్కడ వనమాను కాదు.. నన్ను చూసి ఓటు వేయాలి. మనం భారీ మెజార్టీతో గెలవబోతున్నాం' –కొత్తగూడెం సభలో సీఎం కేసీఆర్

- సింగరేణిని అప్పులపాలు చేసింది కాంగ్రెస్ పార్టీనే
- తెలంగాణ వచ్చాకే సంస్థ లాభాల బాట
- నాడు రాష్ట్రమంతటా చీకట్లు.. నేడు వెలుగులు
- ఎస్సీల అభ్యున్నతి కోసమే దళితబంధు
- వనమా భారీ మెజార్టీతో గెలుస్తారు
- కొత్తగూడెం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



# సింగరేణి గడ్డపై
# గులాబీ జెండా ఎగరాలె..

'దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ సింగరేణిని అప్పులపాలు చేసింది. 134 ఏళ్ల చరిత్ర కలిగిన సంస్థలో చివరికి కేంద్రానికి 49 శాతం వాటా ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే. నాడు సింగరేణి పరిధిలో లాభాలు కేవలం రూ.60 కోట్లు ఉండేవి. తెలంగాణ వచ్చాక లాభాలను రూ.700 కోట్లకు తీసుకొస్తున్నాం. సంస్థ పరిధిలో కొత్త నియామకాలు చేపట్టడంతోపాటు వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. కొత్తగూడెం నియోజకవర్గం పూర్తిగా సింగరేణి ప్రాంతం. వచ్చే ఎన్నికల్లో ఇక్కడ గులాబీ జెండా మాత్రమే ఎగరాలి' అని బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కే.చంద్రశేఖరరావు అన్నారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం పార్టీ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం మాట్లాడారు.

*- భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 5 (నమస్తే తెలంగాణ)*

8వ పేజీలో



మాట్లాడుతున్న కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా

## కొత్తగూడెం జన సంద్రం

- జాతరను తలపించిన ప్రజా ఆశీర్వాద సభా ప్రాంగణం
- కదంతొక్కిన నియోజకవర్గ ప్రజానీకం
- సభ సక్సెస్‌తో బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్

మధ్య పేజీలో..



కొత్తగూడెంలో సీఎం ఆశీర్వాద సభకు హాజరైన ప్రజలు